పెన్ పవర్
రాయలసీమ
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా। తిరుపతి జిల్లా। చిత్తూరు జిల్లా। వై.ఎస్.ఆర్. కడప జిల్లా।

# 20 లక్షలు రూపాయలతో బీ.టీ రోడ్డు పనులును పరిశీలిస్తున్న కోటంరెడ్డి






నెల్లూరు పెన్ పవర్ మార్చి 14. నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 30వ డివిజన్, శ్రామిక నగర్ నందు 20 లక్షల రూపాయలతో జరుగుతున్న బీ.టీ. రోడ్డు పనులను కార్పొరేషన్ అధికారులు మరియు కూటమి నాయకులతో కలసి పరిశీలించిన టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి.కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి 30వ డివిజన్ అభివృద్ధికి 9 కోట్ల 4 లక్షల రూపాయల నిధులు కేటాయించాము. టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి. స్థానిక ప్రజల సూచనలు, అభ్యర్ధన మేరకే అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి. అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన రోజు చెప్పిన మాట ప్రకారం 60 రోజుల్లో 240 పనులు పూర్తి చేసి, ఈ నెల 22వ తేదీన కూటమి నాయకుల సమక్షంలో ప్రజలచేతే ప్రారంభోత్సవాలు చేయిస్తాం. టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో, నెల్లూరు రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి సారథ్యంలో నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో వందల కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి. నెల్లూరు రూరల్ అభివృద్ధికి సహకరిస్తున్న ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు గ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ యువనేత, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి జిల్లా మంత్రులు పొంగూరు నారాయణ ఆనం రామనారాయణ రెడ్డి శాసనమండలి సభ్యులు మరియు టిడిపి నెల్లూరు పార్లమెంటరీ అధ్యక్షులు బీద రవిచంద్ర నెల్లూరు రూరల్ నియోజకవర్గ ప్రజల పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు. టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి. పై కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ మన్నేపల్లి రఘు, కో క్లస్టర్ ఇంచార్జ్ పల్నాటి మస్తాన్ నాయుడు, 30వ డివిజన్ టిడిపి అధ్యక్షుడు అత్తివరపు యానదయ్య, 31వ డివిజన్ అధ్యక్షుడు కూకటి హరిబాబు యాదవ్, 31వ డివిజన్ టీడీపీ నాయకులు బత్తల కృష్ణ, టిడిపి నాయకులు ఓబుల్ రాజు, జమీర్, ఖాదర్ భాష, సురేష్, కమాలుద్దీన్, మున్నాఫ్, సత్తాజ్, జున్ను, విఘ్నేశ్వర రావ , హఫీజ్, శివకుమార్, హుస్సేన్ బంకాపురి రాజేష్, రాముడు, లక్ష్మణ్, అయ్యప్ప, షాహుల్, గౌస్ బాషా, తురకా కృష్ణ , విజయ్ రెడ్డి , మున్నా ఫ్, సాతాజ్, విక్రమ్ , శ్రీహరి , నాగరాజు, కామేశ్వర రావు, రాము, బద్దెపూడి కృష్ణ, అనిల్, కోటి, షఫీ, షేన్ముగం, శేషయ్య,దుర్గా ప్రసాద్, నాగమణి, దొరసానమ్మ, కరీమా, రుక్మిణి జనసేన నాయకులు కృష్ణవేణి, మరియు స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సూళ్లూరుపేటలోని శ్రీ వెంకటేశ్వర జువెలర్స్ షాపులో భారీ దోపిడి...

సూళ్లూరుపేట,పెన్ పవర్, మార్చి 14 తిరుపతి జిల్లా సూళ్లూరుపేట పట్టణంలోని కచేరి వీధిలోనీ శ్రీ వెంకటేశ్వర జువెలర్స్‌లో శనివారం మధ్యాహ్న సమయంలో షాపులో దోపిడి జరిగింది. ఓ దుండగుడు కొనుగోలు చేస్తున్నట్లుగా నటిస్తూ కొంతసేపు అక్కడే తిరిగాడు. అనంతరం ఒక్కసారిగా షాపు యజమాని కళ్లలో కారం పొడి చల్లి బంగారు నగలను పట్టుకెళ్లాడు. కారం పొడి వల్ల యజమాని కొంతసేపు ఏమీ చూడలేని పరిస్థితి ఏర్పడడంతో దుండగుడు ఆ అవకాశాన్ని వినియోగించుకుని షాపులో ఉన్న సుమారు రూ.30 లక్షల విలువైన 916హాల్మార్క్ బంగారు నగలను అపహరించుకుని అక్కడి నుంచి పరారయ్యాడు. ఈ ఘటనతో కచేరి వీధి ప్రాంతంలో ఒక్కసారిగా కలకలం రేగింది. సమాచారం అందుకున్న వెంటనే సూళ్లూరుపేట పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. షాపు యజమాని మరియు అక్కడున్న వారిని విచారించారు. అలాగే పరిసర ప్రాంతాల్లో ఉన్న సీసీ కెమెరాల దృశ్యాలను పరిశీలిస్తూ దుండగుడిని గుర్తించే పనిలో పోలీసులు నిమగ్నమయ్యారు. ఈ ఘటనపై కేసు




నమోదు చేసి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# బాలికల పాఠశాలలో ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ఆకస్మిక తనిఖీ





కోవూరు, పెన్ పవర్, మార్చి 14: కోవూరులోని జెడ్పి బాలికల ఉన్నత పాఠశాలను ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని వసతులు, మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును ఆమె స్వయంగా పరిశీలించారు. విద్యార్థినులు ఆరుబయట కూర్చుని భోజనం చేయడం గమనించిన ఎమ్మెల్యే త్వరలోనే పాఠశాల ఆవరణలో డైనింగ్ హాల్ నిర్మించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. భోజన నాణ్యతను పరిశీలించేందుకు ఎమ్మెల్యే విద్యార్థినులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. వంటకాల రుచి, పరిశుభ్రతపై సంతృప్తి వ్యక్తం చేస్తూనే నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడవద్దని నిర్వాహకులకు సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని ఆమె హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మార్చి 16 నుంచి ప్రారంభం కానున్న పదో తరగతి పబ్లిక్ పరీక్షల నేపథ్యంలో విద్యార్థినులతో మాట్లాడి శుభాకాంక్షలు తెలిపారు. పరీక్షలంటే భయపడకుండా ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని, మంచి మార్కులు సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు పేరు తీసుకురావాలని సూచించారు. అలాగే వైద్య ఆరోగ్య శాఖ చేపట్టిన హెచ్‌పివి (హ్యూమన్ పాపిలోమా వైరస్) వ్యాక్సినేషన్‌పై కూడా విద్యార్థినులకు అవగాహన కల్పించారు. 14 నుంచి 15 సంవత్సరాల లోపు వయస్సున్న ఆడపిల్లలు గర్భాశయ క్యాన్సర్ నివారణ కోసం హెచ్‌పివి టీకాను తప్పనిసరిగా తీసుకోవాలని ఎమ్మెల్యే తెలిపారు. బాలికల ఆరోగ్యం సమాజ ఆరోగ్యానికి అత్యంత కీలకమని పేర్కొన్నారు.

# విద్యాసంస్థల డ్రైవర్లు నిబంధనలు పాటించాలసిందే : సి.ఐ.మోహన్ రెడ్డి

పలమనేరు,పెన్ పవర్, మార్చి 14, ప్రైవేటు విద్యాసంస్థల డ్రైవర్లు నిబంధనలు పాటించాలసిందేనని సి.ఐ.మోహన్ రెడ్డి సూచించారు.శనివారం పలమనేరు పట్టణ పరిధిలోని ప్రైవేటు పాఠశాలలు మరియు కళాశాలల బస్సు డ్రైవర్లతో సమావేశం ఏర్పాటుచేశారు.ఈసందర్భంగా ఆయన అందరి డ్రైవర్ల లైసెన్సులను తనిఖీ చేశారు.రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా అవగాహన కల్పించడంతో బాటు తగు సూచనలు చేశారు.

రౌడీ షీటర్లకు హెచ్చరికలు

పట్టణంలోని రౌడీషీటర్లను మరియు బ్యాడ్ క్యారెక్టర్ ఉన్న వ్యక్తులను పోలీసు స్టేషన్కు పిలిపించి, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు పాల్పడకుండా,మరియు



ఎటువంటి గొడవలకు వెళ్లకుండా ఉండాలని హెచ్చరిస్తున్నా అలాగే పలు విషయాలపై ఆయన కౌన్సెలింగ్ ఇచ్చారు.ఇందులో ఎస్.ఐ.స్వర్ణతేజ మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# జాతీయ లోక్ అదాలత్ నందు 869 కేసులు పరిస్కారం

## సీనియర్ సివిల్ న్యాయమూర్తి వావిలి ఆదినారాయణ

పలమనేరు,పెన్ పవర్, మార్చి 14, జాతీయ లోక్ అదాలత్ నందు 869కేసులు పరిస్కారం చేసినట్లు సీనియర్ సివిల్ న్యాయ మూర్తి వావిలి అదినారాయణ తెలిపారు.శనివారం ఆయన మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా జరుగుతున్న జాతీయ లోక్ ఆదాలత్ కక్షిదారులకు మంచి సువర్ణ అవకాశమన్నారు. ఇరువర్గాల కక్షిదారులు రాజీమార్గంలో కేసులను పరిష్కరించు కోవడానికి సుప్రీంకోర్టు నిర్ణయించిందని తెలిపారు.ఈ జాతీయ లోక్ అదాలత్ నందు ఇద్దరు పార్టీలు సమానంగా గెలుపొందినట్లు అవార్డును పొందవచ్చునన్నారు. ఈ అవార్డు కాపీలు సుప్రీంకోర్టు జడ్జిమెంట్ తో సమానమని కావున ఇరువర్గ పార్టీలు రాజీమార్గమే రాజమార్గంగా ఎన్నుకొని కోర్టు నందు పెండింగ్లో ఉన్న కేసులను పరిష్కరించు కోవాలని సూచించారు. ఈ జాతీయ లోక్ అదాలత్ నందు మొత్తం 869 కేసులు పరిష్కరించగా అందులో సివిల్ కేసులు 08, క్రిమినల్ కేసులు 834 మరియు బ్యాంకు రికవరీ కేసులు 27 ఉండగా,ఈ మొత్తం కేసుల రికవరీ రూపాయలు 1 కోటి



5లక్షల 66వేల702 రూపాయలని ఆయన తెలిపారు.ఈ సమావేశంలో జూనియర్ సివిల్ న్యాయమూర్తి యం. మాధవి,సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ సునీల్ రెడ్డి, అడ్వకేట్స్ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ యల్. భాస్కర్,సీనియర్ న్యాయవాదులు రెడ్డెప్ప శెట్టి,సయ్యద్ ఇస్మాయిల్,నారాయణ రెడ్డి,ఆంజనేయులు మరియు అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ జగదీశ్,బ్యాంకు,పోలీసు అధికారులు,కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తిలో జాతీయ లోక్ అదాలత్ విజయవంతం

## -- 1937 కేసులు పరిష్కారం, రూ.1.01 కోట్ల వసూళ్లు





శ్రీకాళహస్తి, పెన్ పవర్ ,మార్చి ,14 : లోక్ అదాలత్‌లో ఇచ్చే తీర్పు అంతిమమైనదని, కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని 12వ అదనపు జిల్లా జడ్జి శ్రీనివాస్ నాయక్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఆదేశాల మేరకు శనివారం శ్రీకాళహస్తి పట్టణంలోని కోర్టు ఆవరణలో జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం ఆయన ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి బేబీ రాణి, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి, జూనియర్ సివిల్ జడ్జి కృష్ణప్రియ, సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ సాంబశివ, న్యాయవాదులు, శ్రీకాళహస్తి బార్ అసోసియేషన్ సభ్యులు, వివిధ శాఖల అధికారులు, కక్షిదారులు పాల్గొన్నారు. కార్యక్రమానికి ముందు కోర్టు ఆవరణలో తిరుపతి సంకల్ప హాస్పిటల్ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంప్ నిర్వహించారు. న్యాయమూర్తులు దీన్ని ప్రారంభించి ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ, లోక్ అదాలత్ ద్వారా రాజీమార్గంలో కేసులు పరిష్కరించుకోవడం వల్ల సమయం, ధనం ఆదా అవుతాయని తెలిపారు. లోక్ అదాలత్‌లో ఇచ్చే తీర్పు తుది తీర్పుగా ఉండి, దానికి అప్పీల్ ఉండదని చెప్పారు. సివిల్ కేసులు అలాగే రాజీకి లోబడిన క్రిమినల్ కేసులు కూడా లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకోవచ్చని వివరించారు. కోర్టుల్లో పెండింగ్‌లో లేని ప్రీలిటిగేషన్ కేసులను కూడా ఇక్కడ రాజీ ద్వారా పరిష్కరించే అవకాశం ఉందని, కక్షిదారులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. ఈ జాతీయ లోక్ అదాలత్‌లో సుమారు 1937 కేసులు పరిష్కరించబడగా, రూ.1,01,73,495 నగదు వసూలు అయినట్లు అధికారులు తెలిపారు.

# అన్నదాతకు అండగా ఎన్డీయే కూటమి

## తెలుగుదేశం పార్టీ -- శ్రీకాళహస్తి నియోజకవర్గం

శ్రీకాళహస్తి , పెన్ పవర్, మార్చి ,14 : భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సహకారం, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంకల్పంతో రాష్ట్ర రైతాంగానికి మేలు చేసే విధంగా ఎన్డీయే కూటమి ప్రభుత్వం పలు సంక్షేమ కార్యక్రమాలు చేపడుతూ అన్నదాతలకు అండగా నిలుస్తోందని తెలుగుదేశం పార్టీ నాయకులు తెలిపారు. గత ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ ‘అన్నదాత సుఖీభవ--పీఎం కిసాన్’ పథకం కింద మూడో విడతగా రైతుల ఖాతాల్లో రూ.6,000 జమ కావడంతో రైతు కుటుంబాల్లో ఉగాది ఆనందం వెల్లివిరిసిందన్నారు. ఈ మూడో విడతతో కలిసి సంవత్సరానికి మొత్తం రూ.20,000 ఆర్థిక సాయం పూర్తిగా అందిస్తూ కూటమి ప్రభుత్వం తన మాట నిలబెట్టుకుందని వారు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శ్రీకాళహస్తి పట్టణ పొలిమేరలోని పంట పొలాల్లో నిలబడి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు డిప్యూటీ సీఎం చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ‘అన్నదాత సుఖీభవ--పీఎం కిసాన్’ పథకం కింద 2025--26 సంవత్సరానికి రైతు సోదర సోదరీమణులకు మొత్తం రూ.8,985.41 కోట్లు అందుతున్నాయని తెలిపారు. ఇందులో రాష్ట్ర ప్రభుత్వం వాటాగా రూ.6,560.18 కోట్లు, కేంద్ర ప్రభుత్వం వాటాగా రూ.2,425.23 కోట్లు ఉన్నాయని వివరించారు. గత వైసీపీ ప్రభుత్వ కాలంలో రైతులకు ఏడాదికి కేవలం రూ.7,500 మాత్రమే అందేదని, ప్రస్తుతం ఎన్డీయే కూటమి ప్రభుత్వంలో రాష్ట్ర ప్రభుత్వం రూ.14,000 అందిస్తున్నందున గతంతో పోలిస్తే రూ.6,500 ఎక్కువ సాయం అందుతోందని తెలిపారు.



రైతు సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని పలు సాగునీటి ప్రాజెక్టుల పనులు కూడా వేగవంతంగా కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. 2026 జూలై నాటికి వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించారని, అలాగే పోలవరం ప్రాజెక్టును 2027లో జాతికి అంకితం చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ‘చేతల ప్రభుత్వం’ మాత్రమే కాకుండా ‘మంచి ప్రభుత్వం’గా కూడా ప్రజల మన్ననలు పొందుతోందని నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రెడ్డివారి గురవారెడ్డి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శులు డా. జి. దశరథాచారి, గాలి చలపతి నాయుడు, వన్నెకుల క్షత్రియ సంక్షేమం మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గిరిజన సలహా మండలి సభ్యులు యం. సుబ్బయ్య, బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా. యం. ఉమేష్ రావు, శ్రీకాళహస్తి పట్టణ కార్యనిర్వాహక కార్యదర్శి వజ్రం కిషోర్, బిసి విభాగం తిరుపతి పార్లమెంట్ నాయకుడు తీర్థం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# క్రమశిక్షణ తో కూడిన విద్యను అభ్యసించాలి హెచ్ఎం రాజేంద్ర నాయుడు

గంగాధర నెల్లూరు: పెన్ పవర్, మార్చి, 14:విద్యార్థులు విద్యతోపాటు క్రమశిక్షణ కూడా అవసరమని ప్రధానోపాధ్యాయులు రాజేంద్రనాయుడు తెలిపారు.శుక్రవారం మండలంలోని తూగుండ్రం జడ్పీ హైస్కూల్లో పదవ తరగతి విద్యార్థులు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. స్కూల్లో ఓం ముగ్గు వేసి జ్యోతి వెలిగించారు విద్యార్థులు అనంతరం సరస్వతి పూజ చేసి చేశారు. పలమనేరు డిగ్రీ కాలేజ్ ఎకనామిక్స్ లెక్చరర్ రుక్మిణి రెడ్డి మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు ఉత్తీర్ణత శాతమే విద్యార్థులకు తొలిమెట్టు అన్నారు. విద్యార్థులు పరీక్ష రాసేటప్పుడు ఒత్తిడికి గురు కాకుండా పరీక్ష రాయాలని పబ్లిక్ పరీక్షల్లో మంచి మార్కులు రావాలని తెలిపారు. అనంతరం 45 సంవత్సరాల క్రితం తూగుండ్రం హైస్కూల్లో పూర్వ విద్యార్థి తూగుండ్రం మనెగారు మాదిరెడ్డి కుమారుడు రవి రెడ్డి 6,7,8,9 తరగతుల విద్యార్థులకు ప్రతి సంవత్సరం ఫస్ట్ క్లాస్ విద్యార్థికి 1500, సెకండ్ క్లాస్ విద్యార్థికి



1000, రూపాయలు బహుమతిగా ప్రతి సంవత్సరం ఇస్తానని తెలిపారు.

## ఊరందూరులో ఎమ్మెల్యే సుదీర్ రెడ్డి నూతన గృహ ప్రవేశం ఘనంగా



శ్రీకాళహస్తి , పెన్ పవర్ ,మార్చి ,14 : శనివారం స్థానిక ఊరందూరు గ్రామంలో శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుదీర్ రెడ్డి నిర్మించిన నూతన గృహానికి గృహ ప్రవేశ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర సాంస్కృతిక విభాగం కార్యనిర్వాహక కార్యదర్శి నెమళ్లూరు బుజ్జి హాజరై ఎమ్మెల్యే దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీకాళహస్తి పట్టణానికి చెందిన ప్రముఖ మోడర్న్ పెయింటింగ్ కళాకారుడు మోర్కొండ చంద్రశేఖర్ రూపొందించిన అందమైన పెయింటింగ్‌ను ఎమ్మెల్యే దంపతులకు బహుకరించారు. పెయింటింగ్‌ను స్వీకరించిన ఎమ్మెల్యే బొజ్జల సుదీర్ రెడ్డి దంపతులు కళాకారుడు మోర్కొండ చంద్రశేఖర్ ప్రతిభను ప్రశంసిస్తూ, పెయింటింగ్ ఎంతో అందంగా ఉందని అభినందనలు తెలిపారు.

## నెల్లూరులో పలు హోటల్స్ తనిఖీ 92 సిలిండర్లు సీజ్



నెల్లూరు పెన్ పవర్ మార్చి 14. జిల్లాలోని పలు హోటల్లు దుకాణాలు రెస్టారెంట్లు గ్యాస్ రీఫిల్లింగ్ యూనిట్ల వద్ద విజిలెన్స్ ఎన్‌ఫోర్స్ మెంట్ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు ఇళ్లల్లో వాడే సిలిండర్లు అక్రమంగా హోటల్స్ లో వాడుతున్నట్లు గుర్తించారు భారత్ గ్యాస్ 21 ఖాళీ సిలిండర్లు ఇండియన్ 17 ఖాళీ సిలిండర్లు ఇండియన్ 3 నిండిన సిలిండర్లు మొత్తం 92 గ్యాస్ సిలిండర్లు సీజ్ చేశారు

## శనీశ్వర స్వామి ఆలయం లో ప్రత్యేక పూజలు

కోవూరు పెన్ పవర్ మార్చి 14. నెల్లూరు జిల్లా కోవూరు మండలం పోతిరెడ్డి పాలెం షుగర్ ఫ్యాక్టరీ సమీపంలో ఉన్న శనీశ్వర స్వామి ఆలయంలో శనివారం సందర్భంగా భక్తుల రద్దీ నెలకొంది. ఉదయం నుంచే భారీగా వచ్చిన భక్తులు శనేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి మాట్లాడుతూ ఆలయానికి ప్రతి శనివారం పెద్ద సంఖ్యలో భక్తులు వస్తున్నారని తెలిపారు. అయితే గుడి ప్రాంగణంలో అన్నప్రసాదం స్వీకరించే సమయంలో భక్తులు ఎండలోనే కూర్చొని తినాల్సి వస్తోందని చెప్పారు. అందుకే ఆలయ ప్రాంగణంలో భక్తుల సౌకర్యార్థం



ఒక షెడ్డు నిర్మించి ఇవ్వాలని కోరారు. ఎంతో మహిమ గల ఈ శనీశ్వర స్వామి ఆలయాన్ని ప్రతి ఒక్కరూ దర్శించుకుని స్వామివారి ఆశీస్సులు పొందాలని వినోద్ స్వామి తెలిపారు.

## విపిఆర్ ఫౌండేషన్ ద్వారా మసీదులకు వాటర్ కూలర్ల అందజేసిన ప్రశాంతి రెడ్డి

నెల్లూరు పెన్ పవర్ మార్చి 14. వేసవి కాలంలో మసీదులలో తాగునీటి కోసం యిబ్బందులు పడుతున్నామని ముస్లిం మత పెద్దలు చేసిన విన్నపానికి కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి స్పందించారు. నెల్లూరు నగరం మాగుంట లే అఔట్ లోని తమ నివాసంలో విపిఆర్ ఫౌండేషన్ ద్వారా ఇందుకూరుపేట మండలానికి చెందిన రాముడు పాళెం, మైపాడు, పాములవారి పాళెం, కొత్తూరు, పల్లిపాడు, నిడిముసలి మరియు డేవిస్ పేట గ్రామాలకు చెందిన మసీదు పెద్దలకు వాటర్ కూలర్లను అందజేసి తమ సేవా దృక్పథాన్ని చాటుకున్నారు.



తమ అభ్యర్థనను మన్నించి మసీదులలో ప్రార్థనలకు వచ్చే భక్తుల దాహార్తిని తీర్చడానికి ముందుకు వచ్చినందుకు ముస్లిం మత పెద్దలు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాజకీయాలకు అతీతంగా ప్రజా అవసరాలను గుర్తించి కుల మతాలకు అతీతంగా విపిఆర్ ఫౌండేషన్ ద్వారా వేమిరెడ్డి దంపతులు చేస్తున్న సేవా కార్యక్రమాలను కొనియాడారు. ప్రజల సమస్యలను గుర్తించి అడిగిన వెంటనే స్పందించే మనసున్న నాయకులని ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఆశీర్వచనాలు అందజేశారు.

# జర్నలిస్ట్ ఉమాపతి పై దాడికి పాల్పడిన వారిని తక్షణం అరెస్టు చేయాలి

### కాంగ్రెస్ పార్టీ తిరుపతి అర్బన్ జిల్లా అధ్యక్షుడు గౌడపేరు చిట్టిబాబు డిమాండ్







తిరుపతి పెన్ పవర్ మార్చి 14:-రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత తెలుగు తమ్ముళ్లు అధికారాన్ని అడ్డుపెట్టుకొని భూ దందాలకు, దురాక్రమాలకు పాల్పడుతున్నారని దీనినెత్తి చూపిన సూర్య పత్రిక రిపోర్టర్ ఉమాపతి పై దాడికిపాల్పడటం దుర్మార్గమని తక్షణమే వారిని అరెస్టు చేయాలని కాంగ్రెస్ పార్టీ తిరుపతి అర్బన్ జిల్లా అధ్యక్షుడు గౌడపేరు చిట్టిబాబు డిమాండ్ చేశారు. దాడిలో గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న జర్నలిస్ట్ ఉమాపతిని శనివారం ఆయన పరామర్శించారు. జరిగిన సంఘటన కు సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా గౌడపేరు చిట్టిబాబు మాట్లాడుతూ జర్నలిస్టుగా అధికార పార్టీ భూ కబ్జాలను పత్రికలో బయట పెట్టినందుకు ఆయనపై తెలుగు తమ్ముళ్లు మూకుమ్మడిగా దాడి చేయడం, కెమెరాలను ధ్వంసం చేయడం అనైతికం ప్రజాస్వానికమన్నారు. గత వైసిపి ప్రభుత్వం సైతం భూ కబ్జాలు దందాలకు పాల్పడి ప్రజాగ్రహానికి గురిని విషయం అధికార పార్టీ నేతలు గుర్తుంచుకోవాలన్నారు. జర్నలిస్టుపై దాడి చేసినవారు చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని అనుచరులని తెలిసి పోలీసులు కూడా ఎలాంటి చర్యలు తీసుకోలేదని స్పష్టంగా అర్థమవుతుందన్నారు. చివరకు ఈ సంఘటనపై ఎమ్మెల్యే కూడా స్పందించకపోవడం దారుణం అన్నారు. వెంటనే జర్నలిస్ట్ ఉమాపతి పై దాడి చేసిన వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ ఆక్ట్ కింద కేసులు నమోదు చేయాలని, బాధితుడికి వైద్య ఖర్చులన్నీ ప్రభుత్వమే భరించాలని, ధ్వంసం చేసిన కెమెరాలకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బాదితుడికి న్యాయం జరిగే వరకు పెద్ద ఎత్తున ఆందోళనలో చేపడుతామని ఆయన హెచ్చరించారు.

# ప్రకృతి సంపదను కాపాడండి... రైతులను ఆదుకోండి...

### స్వర్ణముఖి నదిలో అక్రమ ఇసుక దందాపై మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య, వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి ఆగ్రహం...







పెళ్లకూరు, పెన్ పవర్, మార్చి 14 పెళ్లకూరు మండల పరిధిలోని కలవకూరు ఇసుక అక్రమ దందా విపరీతంగా జరుగుతోందని సూళ్లూరుపేట మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య తీవ్రంగా విమర్శించారు. స్థానిక ఎమ్మెల్యేతో పాటు టీడీపీ ఇన్‌చార్జ్, కూటమి నాయకులు కలిసి స్వర్ణముఖి నదిలో అక్రమంగా ఇసుక తరలిస్తూ కోట్లాది రూపాయలు దోచుకుంటున్నారని ఆయన ఆరోపించారు. తిరుపతి జిల్లా పెళ్లకూరు మండలం కలవకూరు గ్రామంలోని స్వర్ణముఖి నదిలో డీషిల్టింగ్ పేరుతో భారీ యంత్రాలు ఉపయోగించి టిప్పర్ల ద్వారా ఇష్టారాజ్యంగా ఇసుక తరలింపు జరుగుతోందని తెలిపారు. దీనిపై వైసీపీ రాష్ట్ర కార్యదర్శి కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి, పెళ్లకూరు మండల జెడ్పీటీసీ ప్రిస్కిల్లా,ఎంపీపీ శేఖర్‌రెడ్డి నాయకులు మరియు రైతులతో కలిసి నది వద్దకు వెళ్లి అక్రమంగా ఇసుక లోడింగ్ చేస్తున్న యంత్రాలను అడ్డుకుని నిలిపివేశారు. నదిలో భారీగా తవ్వకాలు జరిపి స్వర్ణముఖిని పెద్ద పెద్ద అగాదాలుగా మార్చివేసిన పరిస్థితిని చూసి మాజీ ఎమ్మెల్యే సంజీవయ్య ఆవేదన వ్యక్తం చేశారు. వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా స్వర్ణముఖి నదిలో భారీ యంత్రాలు పెట్టి ఇసుకను తరలించడం దుర్మార్గమని మండిపడ్డారు. ఇసుక ఎత్తుకొనే అనుమతులు ప్రభుత్వం కల్పించిన దాని ఉల్లంఘించి టిప్పర్ లో, హిటాచి లతో ఇసుక తరలించే దానికి గ్రావెల్ తో రోడ్లు వేసి ఎక్కువ లోతు ఇసుక ఎత్తి రైతులను బై భ్రాంతులకు గురి చేస్తున్నారని డీషిల్టింగ్ పేరుతో అక్రమంగా అనుమతులు పొందారని, కానీ నిబంధనల ప్రకారం సంబంధిత శాఖ జిల్లా అధికారులు పరిశీలించి కొలతలు వేసిన తర్వాత మాత్రమే పాయింట్లు ఏర్పాటు చేయాలని ఉన్నప్పటికీ వాటిని పూర్తిగా ఉల్లంఘించారని ఆరోపించారు. సుమారు 20 నుంచి 30 అడుగుల వరకు తవ్వకాలు చేసి స్వర్ణముఖి నదిని నామరూపాలు లేకుండా చేస్తున్నారని తీవ్రంగా విమర్శించారు. ఇసుక తరలింపుల్లో తమకు సంబంధం లేదని చెబుతున్న టిడిపి నాయకులు సంబంధిత జిల్లా అధికారులను స్వర్ణముఖి నది వద్దకు తీసుకువచ్చి జరుగుతున్న అక్రమాలను అడ్డుకోవాలని డిమాండ్ చేశారు. ఇలా జరిగిన సమయంలో హైకోర్టును ఆశ్రయిస్తామని తెలియజేశారు. ఈ సందర్భంగా పలువురు రైతులు స్వర్ణముఖి నదిలో జరుగుతున్న అక్రమ తవ్వకాలపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. అలాగే సంజీవయ్య, సత్యనారాయణరెడ్డి తదితర నాయకులు ప్రజాప్రతినిధులు, రైతులతో కలిసి అక్రమ తవ్వకాలను అడ్డుకుంటూ పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. ఇదిలా ఉండగా అక్రమ ఇసుక దందాను అడ్డుకోవాల్సిన పోలీసులు, ఆందోళన చేస్తున్న వైసీపీ నాయకులను అడ్డుకోవడం గమనార్హమని అన్నారు. తగు విచారణ జరిపి ఇసుక రవాణా ప్రాంతంలో జరుగుతున్నటువంటి పరిమాణాలు బట్టి విచారించి చర్యలు తీసుకుంటామని సిఐ సంగమేశ్వర, పెళ్లకూరు ఎస్ఐ ఆదిలక్ష్మి తెలియజేశారు. ఇలాగే స్వర్ణముఖి నదిలో జరుగుతున్న ఇసుక దోపిడీ జరిగితే అడ్డుకునేందుకు రైతులతో, స్వర్ణముఖి నది పరివాహ ప్రాంత రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కొనసాగిస్తామని వైసీపీ నాయకులు స్పష్టం చేశారు.

# కోవూరు పంచాయతీలో ని 1 2 వార్డులను సందర్శించిన వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి





కోవూరు పెన్ పవర్ మార్చి 14. కోవూరు పంచాయతీలో ని 1.2. వార్డులను సందర్శించిన కోవూరు ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి ఆమె ప్రజల సమస్యలపై అడిగి తెలుసుకున్నారు స్థానికంగా జరిగే అభివృద్ధి పనులు వివరాలు అడిగి తెలుసుకున్నారు చేసుకున్నారు వివిధ ప్రజా అవసరాలకు సంబంధించిన అర్జీలు స్వీకరించారు ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ శాంతినగర్లో ఒక కోటి 48 లక్షలు వాటర్ ట్యాంకు పైప్ లైన్ నిర్మాణా పనులు దాదాపు పూర్తి అయ్యాయని త్వరలోనే ప్రారంభోత్సవం చేస్తాను అన్నారు అలాగే ఒకటి రెండు వార్డుల్లో కొత్తగా వేస్తున్న పైపులైన్స్ కోసం రోడ్లు తవ్వేసిన కారము కారణంగా స్థానికులు ఇబ్బంది పడుతున్నారని ఆ పనులు త్వరగా పూర్తిచేసి ప్రజలకు రాకపోకలు అడ్డంకులు తొలగించాలని ఆమె అధికారులతో సూచించారు

ఆ ఏరియాలో నాయకులు ప్రతి ఒక్కరు కూడా ప్రజలకు ఇబ్బంది లేకుండా ప్రతి ఒక్కరు కలిసికట్టుగా పని చేయాలని మాట్లాడారు

# జనం మెచ్చిన జననాయకుడు పవన్ కళ్యాణ్

కావలి ఆర్సి ఇంచార్జ్ పెన్ పవర్ మార్చి 14 జనం మెచ్చిన జన నాయకుడు పవన్ కళ్యాణ్ అని, పేదల పక్షపతిగా పేదలను ఆదుకునేందుకు జనసేన పార్టీని జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ స్థాపించారని జనసేన పార్టీ ఉదయగిరి నియోజకవర్గం నాయకుడు నిమ్మలపల్లి రామ చైతన్య పేర్కొన్నారు. శనివారం సాయంత్రం జలదంకి బస్టాండ్ సెంటర్ ఆవరణలో జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పార్టీ జెండాను ఆవిష్కరించి, కేక్ ను కట్ చేసి నాయకులు కార్యకర్తలకు పంచిపెట్టారు. అనంతరం రామ చైతన్య మాట్లాడుతూ జనసేన పార్టీ పేద ప్రజల అభ్యున్నతి, సంక్షేమం కోసం పుట్టిందన్నారు. జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ రెండు రాష్ట్రాల్లోని తెలుగు ప్రజలను అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లేందుకు నిబద్ధత పట్టుదల తో సాయి శక్తుల కృషి చేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల పార్టీ అధ్యక్షుడు తోట మురళి, సొసైటీ డైరెక్టర్ జానీ, మండల ప్రధాన కార్యదర్శి సింగమనేని అరవింద్ యాదవ్,జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# అడకత్తెరలో పోలీసులు

పార్వతీపురం: పెన్ పవర్, మార్చి, 14: రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సంధ్యారాణి మాజీ పిఎ కేసులో పోలీసులు అడకత్తెరలో పోక చెక్కలా నలిగిపోతున్న పరిస్థితి కనిపిస్తోంది. కరవమంటే కప్పకి కోపం, విడవమంటే పాముకు కోపమన్న చందంగా వారి పరిస్థితి తయారైంది. కొద్దినెలల క్రితం మంత్రి సంధ్యారాణి పిఎ సతీష్ లైంగికంగా వేధిస్తున్నారని పట్టణానికి చెందిన ఓ మహిళా చిరుద్యోగి పోలీసులకు ఫిర్యాదు చేశారు. పట్టణ పోలీసులు తగు రీతిలో స్పందించలేదని భావించి ఆమె జిల్లా ఎస్పీ ఎన్‌వి మాధవరెడ్డికి కూడా ఫిర్యాదు చేశారు. ఆ సందర్భంగా తన వాట్సాప్‌కు వచ్చిన పలు మెసేజ్‌లను ఆధారాలుగా చూపించి ఫిర్యాదు చేశారు. మంత్రి కుమారుడిపై కూడా ఆమె ఆరోపణలు చేయడం మరింత వివాదాస్పదమైంది. దీంతో ఈ కేసును ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పోలీసులు విచారణ చేపట్టిన తర్వాత జిల్లా ఎస్పీ మాధవరెడ్డి మీడియా సమావేశంలో బయటపడిన అంశాలను వెల్లడించారు. మంత్రి సంధ్యారాణిని అప్రతిష్ట పాలు చేయడానికి తప్పుడు ఆధారాలు సృష్టించి ఆమె కుమారుడిపై ఆరోపణలు చేశారని, చట్టపరంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# బడీ ఈడు పిల్లలు బడిలోనే ఉండాలి -- ప్రగతి స్వచ్ఛంద సంస్థ కోఆర్డినేటర్ చంద్రశేఖర్






శ్రీకాళహస్తి రూరల్, పెన్ పవర్,మార్చి,14 : శ్రీకాళహస్తి రూరల్ మండలం ఈశ్వరయ్య గిరిజన కాలనీలో కొంతమంది విద్యార్థులు బడికి సక్రమంగా హాజరు కావడం లేదని గుర్తించిన పాఠశాల ఉపాధ్యాయులు మరియు ప్రగతి స్వచ్ఛంద సంస్థ కోఆర్డినేటర్ చంద్రశేఖర్ కలిసి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పోతురాజు, ఉపాధ్యాయులు ముని లక్ష్మి, రాజారాణి, శిరీష, మల్లేశ్వరి లతో కలిసి విద్యార్థుల ఇండ్లకు వెళ్లి తల్లిదండ్రులతో మాట్లాడి తమ పిల్లలను ప్రతిరోజు పాఠశాలకు పంపాలని కోరారు. పాఠశాలలో ప్రభుత్వం అందిస్తున్న ఉచిత మధ్యాహ్న భోజన పథకం, యూనిఫామ్‌లు, పాఠ్యపుస్తకాలు వంటి సౌకర్యాల గురించి వారికి వివరించారు. విద్యార్థుల హాజరు తక్కువగా ఉంటే "తల్లికి వందనం" పథకం పొందే అవకాశం తగ్గిపోతుందని కూడా తెలిపారు. ఎక్కువ రోజులు ఇంటి వద్దే కాలక్షేపం చేసే పిల్లలు భవిష్యత్తులో బాల కార్మికులుగా మారే ప్రమాదం ఉందని, బాల్య వివాహాలు జరిగే అవకాశమూ ఉంటుందని హెచ్చరించారు. వాంపల్లి పల్లం ఉన్నత పాఠశాల మరియు

ఈశ్వరయ్య గిరిజన కాలనీ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులను గుర్తించి బడికి క్రమం తప్పకుండా రావాలని వారి తల్లిదండ్రులకు విద్య ప్రాముఖ్యతను వివరించారు.

# వజ్రపహార్ ఆపరేషన్‌లో జిల్లా వ్యాప్తంగా పోలీసుల విస్తృత తనిఖీలు



తిరుపతి , పెన్ పవర్, మార్చి, 14 : తిరుపతి జిల్లా ఎస్పీ శ్రీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్., గారి ఆదేశాల మేరకు "వజ్రపహార్" ఆపరేషన్ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా పోలీసులు విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్లు (జూలూా), నాకాబందీ మరియు విజిబుల్ పోలీసింగ్ చేపట్టారు. పోలీసులు అనుమానితులు, రౌడీషీటర్లు, గంజాయి రవాణా, సైబర్ నేరాలు మరియు ట్రాఫిక్ ఉల్లంఘనలపై ప్రత్యేకంగా తనిఖీలు నిర్వహించారు. గాజులమండ్యం పోలీస్ స్టేషన్ పరిధిలోని పద్మనగర్ ప్రాంతంలో రెనిగుంట సబ్ డివిజన్ ఎస్‌డిపిఓ నాయకత్వంలో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో సమావేశమై గంజాయి వ్యతిరేక ప్రచారం, సైబర్ నేరాలు, ట్రాఫిక్ నియమాలు మరియు శక్తి యాప్ వినియోగంపై అవగాహన కల్పించారు. అలాగే సూల్లూరుపేట సిఐ ఆధ్వర్యంలో తడ, డి.వి. సత్రం, ఓజిలి మరియు సూల్లూరుపేట పోలీస్ స్టేషన్ల ఎస్ఐలు, సిబ్బంది మన్నారపోలూరు గ్రామంలో జూలూా నిర్వహించారు. ఈ తనిఖీల ద్వారా ప్రజల్లో భద్రతా భావం పెంపొందించడంతో పాటు నేరాల నియంత్రణ లక్ష్యంగా చర్యలు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

# హోటళ్లపై తహసీల్దార్ ఆకస్మిక తనిఖీలు



పలమనేరు,పెన్ పవర్, మార్చి 14, పట్టణంలోని పలు హోటల్లు,బేకరీలు,టీ షాపులలో తహసీల్దార్ ఇన్బనాధన్ శని వారం ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు.గృహ అవసరాలకు వాడే గ్యాస్ సిలిండర్లను హోటల్లో,బేకరీలు,టీ స్టాళ్లలో వాడుతున్నారనే తాసిల్దార్ దాడులు నిర్వహించారు. ఇందులో నాలుగు సిలిండర్‌లను సీజ్ చేసినట్లు ఆయన తెలిపారు.హోటళ్లలో, బేకరీలలో,టీ స్టాళ్లలో ఎవరైనా నివాసాలకు ఉపయోగించే సిలిండర్లు వాడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

# ప్రజలకు అండగా .. వారి భవిష్యత్తు కోసం జనసేన పార్టీ

**పేదల సంక్షేమ కోసం ఆవిర్భవించిన పార్టీ జనసేన పార్టీ**

**ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడంలో పవన్ కల్యాణ్ నిరంతరం కృషి**

**పునబాక గ్రామంలో ఘనంగా జనసేన ఆవిర్భావదినోత్సవ వేడుకలు**

**తాళ్ళ రెడ్డి ఆధ్వర్యంలో జనసేన నూతన జెండా ఆవిష్కరణ**



పెళ్లకూరు, పెన్ పవర్, మార్చి 14 ప్రజలకు అండగా నిలుస్తూ వారి భవిష్యత్తు కోసం నిరంతరం పని చేస్తున్న పార్టీ జనసేన పార్టీ అని పెళ్ళకూరు మండల జనసేన నాయకుడు తాళ్ళ రెడ్డిశ్రీనివాస్ అన్నారు. పార్టీ అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గారి ఆదేశాల సూళ్లూరుపేట నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ ఉయ్యాల ప్రవీణ్ గారి అదేశాల మేరకు శనివారం పెళ్ళకూరు మండలంలోని పునబాక పంచాయతీ నందు జనసైనికులు జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవ సభ నిర్వహించారు.తాళ్ళ రెడ్డిశ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధిలో తెలుగు ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడంలో పార్టీ అధ్యక్షులు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నిరంతరం కృషి చేస్తున్నారని, పేదల సంక్షేమ కోసం ఆవిర్భవించిన పార్టీ జనసేన పార్టీ అని అన్నారు. ప్రారంభంలో ఎదురుదెబ్బలు తగిలిన ఓటమిని జయించి 2024 ఎన్నికల్లో 100 శాతం స్ట్రైక్ రేట్ తో చారిత్రకమైన విజయాన్ని అందుకున్నామన్నారు. జనసేన పార్టీ ఆవిర్భవించి నేటికీ 13 ఏళ్ళు పూర్తి అయ్యాయని అన్నారు. బడుగు బలహీన వర్గాల ప్రజలకు జనసేన పార్టీ అండగా ఉంటుందని, పవన్ కళ్యాణ్ నీతి నిజాయితీ గల నాయకుడని ముఖ్యంగా బడుగు బలహీన వర్గాల ప్రజలకు సేవ చేయాలని ఉద్దేశంతో జనసేన పార్టీని స్థాపించారన్నారు. సినీ రంగంలో ఎంతో ఉన్న స్థితిలో ఉన్న పవన్ కళ్యాణ్ ఆదాయాన్ని వదులుకొని పేద ప్రజలకు సామాన్యులకు సేవలు అందించాలని ఉద్దేశంతో 2014 సంవత్సరంలో జనసేన పార్టీని స్థాపించారని, 2024 ఎన్నికల్లో బలమైన శక్తిగా ఎదిగి రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావటానికి పవన్ కళ్యాణ్ చేసిన కృషి ఎంతో ఉందని జనసేన నాయకుడు తాళ్ళ రెడ్డిశ్రీనివాస్ అన్నారు. పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా పార్టీని మరింత బలోపేతం చేయాలన్నారు. జనసేన పార్టీని గ్రామస్థాయిలో బలపరిచి ముందుకు తీసుకెళ్లాలని, ప్రజా సమస్యల పరిష్కారంలో జన సైనికులు కీలక పాత్ర పోషించాలని, పవన్ కళ్యాణ్ ఆశయాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు. జనసేన ఆవిర్భావ దినోత్సవ వేడుకలను రాష్ట్ర వ్యాప్తంగా జన సైనికులు, వీర మహిళలు ఒక పండుగగా జరుపుకుంటున్నారని అన్నారు. జనసేన పార్టీ కోసం కష్టపడిన ప్రతి సైనికునికి తప్పనిసరిగా గుర్తింపు లభిస్తుందన్నారు,సామాన్యుడికి అండ జనసేన పార్టీ అని, రాష్ట్ర ప్రజల సమస్యల పరిష్కారం దిశగా జనసేన పార్టీని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్థాపించారని అన్నారు, పార్టీ స్థాపించిన నాటి నుంచి ప్రజల పక్షాన అనేక పోరాటాలు చేశారన్నారు. అనంతరం కేక్ ను కట్ చేసి ఊరంతా పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో నాయకులు తాళ్ళ యదుభూషణ్, పసల గోపి,తొండు శివశంకర్, కట్టా బాలాజీ,లీలాకృష్ణ, జ్ఞానేష్,నీలం వెంకట్, పేట సుబ్రహ్మణ్యం, తాళ్ళ మోహన్,పేరత్తూరు చినమస్తాన్ ,నాగరాజు, తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు



పలమనేరు,పెన్ పవర్, మార్చి 14, జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం గంగవరం మండలం లోని దండపల్లి నందు నాయకులు, కార్యకర్తలు జనసేన జెండా ఆవిష్కరణ చేశారు.అలాగే గంగవరం పోలీస్ స్టేషన్ ఎదురుగా కేక్ కటింగ్ చేసి నాయకులకు కార్యకర్తలకు పంచిపెట్టారు. ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమాల్లో మండల ఇంచార్జ్ చందు,జిల్లా కార్యదర్శి పూల చైతన్య,నాయకులు పట్టు భాస్కర్ గంగవరం మండలం జనసైనికులు జనసేన నాయకులు వీరమహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇరాక్ పై అమెరికా,ఇజ్రాయెల్ యుద్ధాన్ని ఆపాలి




పలమనేరు,పెన్ పవర్, మార్చి 14, ఇరాక్ పై అమెరికా, ఇజ్రాయెల్ యుద్ధాన్ని ఆపాలని ప్రజా సంఘాల ఆధ్వర్యంలో శనివారం నిరసన ప్రదర్శనలు నిర్వహించారు. అలాగే ఇరాన్ పై అమెరికా ఇజ్రాయిల్ యుద్ధ ఉన్మాదానికి వ్యతిరేకంగా కొవ్వొత్తులతో నిరసన నిర్వహించారు.ఇందులో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు దడాల సుబ్బారావు,జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శి చిరంజీవమ్మ,హంగేరి ఓబుల రాజు,రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వాడ గంగరాజు,సిఐటియు ప్రధాన కార్యదర్శి గిరిధర్ గుప్తా, ఐద్వా జిల్లా కార్యదర్శి భువనేశ్వరి,యుటిఎఫ్ రాష్ట్ర నాయకులు జీవి రమణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం బిసి బాలికల వసతి గృహంలో ఉచిత వైద్య శిబిరం




నెల్లూరు . పెన్ పవర్, మార్చి, 14: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్ఫూర్తితో ఈ రోజు నెల్లూరు జిల్లా కావలి పట్టణం బాపూజీ నగర్లో ఉన్న ప్రభుత్వ బి.సి బాలికల వసతి గృహంలో సంయుక్త సేవా సంస్థ ఆధ్వర్యంలో కావలికి చెందిన మేఘన స్టార్ హాస్పిటల్ వారి సౌజన్యంతో ప్రముఖ వైద్యులు డాక్టర్ సి.విజయ భాస్కర రావు.. చెవి, ముక్కు, గొంతుకు సంబంధించిన సమస్యలు రాకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై 250 మంది విద్యార్థినులకు అవగాహన కల్పించారు. అలాగే మొబైల్ ఎండోస్కోపీ యూనిట్ ద్వారా ఉచితంగా విద్యార్థినులకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మెడిసిన్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో కావలి నియోజకవర్గ యంగ్ ప్రొఫెషనల్, పీ4 కో ఆర్డినేటర్ గుండెమడుగుల సత్యానందం, హాస్టల్ వార్డెన్లు విజయలక్ష్మి, నాగేశ్వరి, సంయుక్త సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా యంగ్ ప్రొఫెషనల్ సత్యానందం మాట్లాడుతూ.. పీ4 స్ఫూర్తితో నిరుపేద విద్యార్థినులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించేందుకు ముందుకు వచ్చిన డాక్టర్ కు ధన్యవాదాలు తెలిపారు.డాక్టర్ సి విజయ భాస్కర రావు మాట్లాడుతూ.. విద్యార్థినులు ముక్కు, గొంతు, చెవి సమస్యలు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని.. ఒకవేళ ఎవరికైనా సమస్యలు వస్తే స్టూడెంట్ ఐడీ కార్డు తీసుకుని తనను సంప్రదిస్తే రాయితీతో మెరుగైన వైద్యం చేస్తానని భరోసా ఇచ్చారు.

# ఏపీ సి హెచ్ ఆర్ పి యఫ్ కావలి డివిజన్ అధ్యక్షుడుగా అనిల్ ని నియమించిన.... రాష్ట్ర అధ్యక్షులు



నెల్లూరు . పెన్ పవర్, మార్చి, 14:కావలి నియోజకవర్గం దగదర్తి మండలం నేషనల్ హైవే ఇండస్ట్రియల్ ఏరియా సున్నపుబట్టి సెంటర్లో ఉన్న రాష్ట్ర ద్వితీయ కార్యాలయంలో శనివారం రాష్ట్ర అధ్యక్షులు ఉదయ్ కుమార్ విలేకరులతో మాట్లాడుతూ ముందుగా వినియోగదారులకు ప్రపంచ వినియోగదారుల దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు మంచి సేవా భావం కలిగి ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో ముందుకు వచ్చిన కావలికి చెందిన కావేటి అనిల్ ని కావలి డివిజన్ అధ్యక్షుడుగా నియమించినట్లు తెలిపారు ఫోరం సభ్యులు ఎక్కడా మచ్చ లేకుండా పని చేయాలని కోరారు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు వినియోగదారులు తమ హక్కులను తెలుసుకోవాలని సూచించారు వస్తువులను కొనుగోలు చేసే సమయంలో విధిగా బిల్లును తీసుకోవాలని కోరారు ప్లాస్టిక్ వాడకం తగ్గించి గుడ్డ సంచులను వాడాలని తెలియజేశారు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు రేపు ప్రపంచ వినియోగదారుల దినోత్సవం జరుపుకుంటున్నాం అని ఆయన తెలియజేశారు

# పూర్వోదయ..పోయే

కడప. పెన్ పవర్, మార్చి, 14:జిల్లాకు పూర్వోదయ స్కీము చేజారిపోయింది. కేంద్రం 60 శాతం, రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం ఆర్థిక సహకారంతో కూడిన పూర్వోదయ స్కీము పనుల జిల్లాల జాబితా నుంచి కడప జిల్లా గల్లంతైంది. 2025 అక్టోబర్, నవంబర్ మాసాల్లో రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి శాశ్వత అభివృద్ధి పనుల ప్రతిపాదనలు స్వీకరించిన సంగతి తెలిసిందే. మొదటి వరుసలో జిల్లా నీటిపారుదలశాఖ రూ.4 వేల కోట్లతో కూడిన పనులకు ప్రతిపాదనలు అందజేసింది. అనంతరం ఫాలోఅప్ చేయడంలో వెనుకబడడం చేజారడానికి కారణమని తెలుస్తోంది. 2025 ఆగస్టు, నవంబర్ మాసాల్లో ఇద్దరు చీఫ్ ఇంజినీర్లు నెలల వ్యవధిలోనే రిటైర్డు కావడం నీటి పారుదలశాఖ అభివృద్ధి తీరు తెన్నులపై ప్రతికూల ప్రభావం పడింది. అప్పట్లో రెగ్యులర్ చీఫ్ ఇంజినీర్ లేకపోవడం, పూర్వోదయ స్కీము పనులపై ఢిల్లీలోని డిపిఆర్ తయారీ ఏజెన్సీకి పనుల వివరాలను అందజేయడంలో జిల్లా నీటి పారుదలశాఖ వైఫల్యమే పూర్వోదయ స్కీమ్ చేజారి పోయినట్లు తెలుస్తోంది. జిల్లాకు చెందిన కూటమి నాయకత్వం రెగ్యులర్ చీఫ్ ఇంజినీర్‌ను నియామకంలో నిర్లక్ష్యం వెరసి పూర్వోదయ స్కీము పనుల పట్ల తగిన శ్రద్ధ తీసుకోకపోవడమూ ఓ కారణమనే వాదన వినిపిస్తోంది. జిల్లా నీటి పారుదలశాఖ 4 వేల కోట్ల పనులకు ప్రతిపాదనలు అం దజేసింది. జివిఎస్ఎస్ రూ.1,100 కోట్లు, టిజిపి రూ.700 కోట్లు, మైనర్ ఇరిగేషన్ రూ.300 కోట్లు ఇరిగేషన్ సర్కిల్ విభాగాల నుంచి ప్రతిపాదనలు అం దజేసింది. ఢిల్లీలోని పూర్వోదయ పర్యవేక్షక నోడల్ ఏజెన్సీ డిపిఆర్ తయారు చేసింది. ఇందుకు సంబంధిత పారామీటర్ల ప్రతిపాదికన పనుల వివరాలను అందజేయడంలో జిల్లా చీఫ్ ఇంజినీరింగ్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవ హరిం చడమే చేజారి పోవడానికి కారణమనే వాదన వినిపిస్తోంది. నెలల వ్యవధిలోనే ఇద్దరు చీఫ్ ఇంజినీర్లు రిటైర్డు కావడం, అనంతరం శ్రీశైలం




ప్రాజెక్టు సూప రింటెండెంట్ ఇన్‌ఛార్జి చీఫ్‌ఇంజినీర్ విధులు స్వీకరించారు. రిటైర్మెంట్ అనం తరం తిరుపతికి చెందిన ఇన్‌ఛార్జి చీఫ్ ఇంజినీర్ వారానికి ఒకసారి జీతాలు, ఇతర అత్యవసర పనుల పరిశీలనకు పరిమితం కావడం, మిగిలిన అత్యవసర పనుల పరిశీలనకు సమ యం లేకపోవడం ఓ కారణమని తెలుస్తోంది. జిల్లాకు చెందిన కూటమి నాయకత్వం కడప సర్కిల్ చీఫ్ ఇంజినీర్ నియామకం వెరసి పూర్వోదయ స్కీము, ఇతర శాశ్వత అభివృద్ధి పనుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడం ఓ కారణమనే వాదన వినిపిస్తోంది. పూర్వోదయ స్కీము పనుల గల్లంతు కావడంపై సంబంధిత చీఫ్ ఇంజినీర్ రవికిరణ్‌ను సంప్రదించగా తాను బాధ్యతలు చేపట్టడానికి ముందు నాటి పూర్వోదయ స్కీము ప్రతిపాదనల వ్యవహారమని, స్టేట్ పాలసీ కింద హార్టికల్చర్‌ను అభివృద్ధి చేయడంపై ప్రభుత్వం దృష్టి సారించిందని పేర్కొనడం గమనార్హం.

# పేదలకు భూ పంపిణీ చేయాలి

కడప. పెన్ పవర్, మార్చి, 14:గ్రామాలలో భూమిలేని నిరుపేదలకు కూటమి ప్రభుత్వం భూ పంపిణీ చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.వెం కటేశ్వర్లు డిమాండ్ చేశారు. శనివారం యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో వ్యవ సాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో భూ సదస్సు జిల్లా అధ్యక్షులు జి.శివకుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జిల్లాలో గ్రామీణ పేదలకు సెంటు భూమి పంపిణీకి నోచుకోలేదన్నారు. రాష్ట్రంలో పరిపాలించిన టిడిపి, వైసిపి, బిజెపి కూటమి ప్రభుత్వాలు పేదలకు భూ పంపిణీ చేయకపోవడం సిగ్గుచేటు అన్నారు. జిల్లాలో కాశినాయన, కలసపాడు, పోరుమామిళ్ల, బద్వేలు, అట్లూరు, బి.కోడూరు, బ్రహ్మంగారిమఠం, మైదుకూరు, ఖాజీపేట, ఒంటిమిట్ట, సిద్ధవటం, నందలూరు, రాజంపేట, పెండ్లిమర్రి, సికేదిన్నె, వియన్ పల్లె, ముద్దనూరు మండలలో ప్రభుత్వ భూములను రాజకీయ నాయకులు, పలుకుబడి కలిగిన వారు, ప్రజాప్రతినిధులు, బంధువులు, ధనవంతులు, ఇతర జిల్లాలకు చెందిన వారు అనర్హులు 14 సంవత్సరాలలో 2 లక్ష ఎకరాల ప్రభుత్వ భూములు భూ అక్రమాలకు పాల్పడ్డారని తెలిపారు. అసైన్డ్ చట్టాన్ని 9/77 ఉల్లంఘించి రెవెన్యూ అధికారులతో లాలూచీపడి దొంగ పాస్ బుక్కులు, పట్టాలు ఆన్లైన్లో నమోదు చేయించుకున్నారని చెప్పారు. బ్యాంకులలో లోన్లు పెట్టి కోట్ల రూపాయలు సొమ్ము చేసుకున్నారని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం రెవెన్యూ సదస్సులో పెద్ద ఎత్తున నిర్వహించిందని తెలిపారు. సంవత్సరమైనా ఒక ఎకరం స్వాధీనం చేసుకోలేక పోయిందన్నారు. భూములు అన్యాక్రాంతమయ్యాయని అనేక వినతి పత్రాలు సమర్పించారని చెప్పారు. వాటిని పరిగణనలోకి తీసుకుని పోలీస్ టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేసి అనర్హుల వద్ద ఉన్న ప్రభుత్వ భూములన్నీ స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేశారు. 14 సంవత్సరాల నుంచి సాగులో ఉన్న పేదలకు కూడా పట్టాలు మంజూరు చేయాలన్నారు. జిల్లాలో 50 సంవ త్సరాల నుంచి జడ్‌హెచ్‌డిసి సొసైటీ భూములు సాగు చేస్తున్న గోపవరం, ముత్తుకూరు, నంద్యాల పేట, చెములూరు, చల్లగిరి గల రెవెన్యూ గ్రామాలలో



దళితులకు పట్టాలు ఆన్‌లైన్ రైతు భరోసా క్రాఫ్ ఇన్సూరెన్స్ రుణమాఫీ తదితర సౌకర్యాలు కల్పించకుండా నిర్లక్ష్యం వహించటం సమంజసం కాదన్నారు. విబిజి ఆర్ఎంజి స్కీంవల్ల గ్రామీణ పేదలు తీవ్రంగా నష్టపోతారని పేర్కొన్నారు. జిల్లా కార్యదర్శి వి.అన్వేష్, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి బి.మనోహర్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి బి.దస్తగిరి రెడ్డి, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి బండి జకర య్య, జిల్లా ఉపాధ్యక్షులు దాసరి వెంకటేష్, కొనేటి నరసయ్య, ఎంబడి పోలయ్య, సురేష్ బాబు, ఎన్. వీరయ్య, అట్లూరు మండల కార్యదర్శి రమణయ్య, కలస పాడు మండల అధ్యక్ష, కార్యదర్శులు ఎడ్ల లాజర్, కాశినాయన మండల కార్య దర్శి కిరణ్ కుమార్, ప్రొద్దుటూరు మండల అధ్యక్ష, కార్యదర్శులు శేఖర్, డేవిడ్ రాజ్, బ్రహ్మంగారిమఠం మండల అధ్యక్ష, కార్యదర్శులు హరి గోవిం దస్వామి, సుబ్బమ్మ, మైదుకూరు నాయకులు బాలవెంకటయ్య, సుబ్బరామయ్య, పోరు మామిళ్ల మండల అధ్యక్ష, కార్యదర్శులు సత్యమయ్య, వీరభద్రయ్య, ఒంటిమిట్ట కార్యదర్శి శివ, వ్యవసాయ కార్మిక సంఘం కార్యకర్తలు పాల్గొన్నారు.

## మొల్లమాంబ సాహిత్యంతెలుగు భాషాభివృద్ధికి తోడ్పాటు : డిఆర్ఓ


కడప . పెన్ పవర్, మార్చి, 14: మొల్లమాంబ సాహిత్యం తెలుగు భాషా అభివృద్ధికి, సామాజిక చైతన్యానికి ఎంతో తోడ్పడిందని డిఆర్ఓ విశ్వేశ్వర నాయుడు తెలిపారు. శుక్రవారం ప్రభుత్వ ఆదేశాల మేరకు కలెక్టర్ కార్యాలయంలోని పిజిఆర్ఎస్ సమావేశపు హాల్‌లో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కవయిత్రి మొల్లమాంబ జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కడప జిల్లా గోపవరం గ్రామంలో కుమ్మరి కుటుంబంలో జన్మించిన మొల్ల 16వ శతాబ్దానికి చెందిన ప్రముఖ తెలుగు కవయిత్రి అని తెలిపారు. ఆమె రచనా శైలి సరళమైంది, రమణీయమైంది గా ఉండటంతో ప్రజలకు సులభంగా అర్థమయ్యేలా ఉండదన్నారు. ఎందరో కవులు శ్రీరాముని చరిత్రను వివిధ విధాలుగా రచించినప్పటికీ, సామాన్య ప్రజలకు అర్థమయ్యే సరళమైన తెలుగు వాడుక భాషలో "మొల్ల రామాయణం"ను రచించడం ఆమె ప్రత్యేకత అని తెలిపారు. మొల్ల రామాయణం తెలుగు సాహిత్యంలో విశిష్ట స్థానం సంపాదించిందన్నారు. కవయిత్రి మొల్ల తెలుగు సాహిత్యానికి చేసిన విశిష్ట సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా ఆమె జీవిత విశేషాలు, సాహిత్య కృషి గురించి సంక్షిప్తంగా వివరించడంతో పాటు, సమాజానికి ఆమె అందించిన ప్రేరణాత్మక సందేశాలను ప్రస్తావించారు. మొల్లమాంబ సాహిత్యం తెలుగు భాషా అభివృద్ధికి, సామాజిక చైతన్యానికి ఎంతో తోడ్పడిందని వక్తలు పేర్కొన్నారు. కార్యక్రమానికి వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారులు, సిబ్బంది, కుల సంఘాల నాయకులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు. వేంపల్లె :



తెలుగు సాహితీ పూదోటలో విరిసిన మల్లెపువ్వు మహాకవయిత్రి, మహాసాధ్వి మొల్లమాంబనని పిసిసి అధికార ప్రతినిధి తులసిరెడ్డి పేర్కొన్నారు. వేంపల్లెలో శు క్రవారం మొల్లమాంబ 586వ జయంతిని కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామాయణం ఒక ఆదర్శ కావ్యం అన్నారు. ఆదర్శ మానవుడు ఎలా ఉండాలో ఆది కవి వాల్మీకి మహర్షి తన రామాయణ కావ్యం ద్వారా 24 వేల శ్లోకాలతో సమాజానికి తెలియ పరిచినట్లు చెప్పారు. అట్టి మహాకావ్యాన్ని కేవలం 871 గద్య పద్యాలతో, అలతి అలతి పదాలతో, తేట తెలుగు పదాలతో, కడప మాండలిక పదాలతో మహాకవయిత్రి మొల్లమాంబ ఆంధ్రీకరించి తెలుగు జాతికి అంకితం చేశారన్నారు.

01
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
క్లాసిఫైడ్ యాడ్స్
కేవలం
యాడ్ 100/-కే
'ఐదు రోజులకు'
'4 సెం.మీ 4 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి'
93948 55244
షరతులు వర్తిస్తాయి

## ఇన్విజిలేటర్లుగా ప్రైవేటు స్కూళ్ల ఉపాధ్యాయులు



విజయనగరం : పెన్ పవర్, మార్చి, 14: విద్యాశాఖలో సమూల మార్పులు తీసుకొస్తామంటే పేదలకు ప్రభుత్వ విద్యను మరింత దగ్గరయ్యే విధంగా ప్రభుత్వం కృషి చేస్తుందోమోనని అందరూ అనుకున్నారు. కానీ కూటమి ప్రభుత్వం విద్యారంగంలో తీసుకుంటున్న నిర్ణయాలు ఎవరికీ అర్థం కానివిగా ఉపాధ్యాయులకు, విద్యార్థులకు నష్టం కలిగించే విధంగా ఉన్నాయన్న చర్చ సర్వత్రా జరుగుతోంది. పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో ఇన్విజిలేటర్లుగా ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయులను నియమించడమే ఇందుకు తాజా ఉదాహరణ అని పలువురు విద్యావేత్తలు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు విమర్శిస్తున్నారు. టెన్త్ పరీక్షలను నిర్వహించేందుకు ఇన్విజిలేటర్లు, చీఫ్ సూపరింటెండెంట్‌లు, డిపార్ట్‌మెంట్ అధికారుల నియామకాలను స్థానికంగా జిల్లా విద్యాశాఖ అధికారులే నియమించేవారు. కానీ తాజాగా జరగనున్న పరీక్షలకు రాష్ట్ర విద్యాశాఖ అధికారులు పాత విధానానికి స్వస్తి చెప్పి ఇష్టారాజ్యంగా సీనియారిటీ చూడకుండా ప్రభుత్వ ఉపాధ్యాయులతో పాటు ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయులను కూడా నియమించారు. ప్రైవేటు టీచర్ల నియామకాల పట్ల సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. జిల్లాలో ఈనెల 16 నుంచి జరగనున్న పదో తరగతి పరీక్షలకు 1210 మందిని ఇన్విజిలేటర్లుగా ప్రభుత్వం నియమించింది.

# నెల్లూరు బిపిసిఎల్ ప్రాజెక్టుపై మళ్లీ ప్రజాభిప్రాయ సేకరణ




నెల్లూరు: పెన్ పవర్, మార్చి, 14: నెల్లూరు జిల్లాలో ప్రతిపాదించిన భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (బిపిసిఎల్) గ్రీన్‌ఫీల్డ్ రిఫైనరీ, పెట్రో కెమికల్ సముదాయం ప్రాజెక్టుపై మళ్లీ ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టాలని కేంద్ర పర్యావరణ మంత్రిత్వ శాఖ నిపుణుల అప్రైజర్ కమిటీ (ఇఎసి) సూచించింది. ప్రాజెక్టు ప్రతిపాదనలో చేసిన మార్పుల నేపథ్యంలో ప్రజల నుంచి లిఖితపూర్వక అభ్యంతరాలు, సూచనలు స్వీకరించి తదుపరి చర్యలు తీసుకోవాలని కమిటీ పేర్కొంది. శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా గూడ్లూరు మండలం చేవూరు గ్రామం వద్ద తొమ్మిది మిలియన్ మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో సుమారు ఆరు వేల ఎకరాల్లో ఏర్పాటు చేయనున్న గ్రీన్‌ఫీల్డ్ రిఫైనరీ, పెట్రో కెమికల్ సముదాయానికి సంబంధించిన టర్మ్స్ ఆఫ్ రిఫరెన్స్ (టిఓఆర్)లో మార్పులు కోరుతూ బిపిసిఎల్ దరఖాస్తు చేసింది. ఈ ప్రతిపాదనను ఇటీవల జరిగిన కమిటీ సమావేశం పరిశీలించింది. ఈ సందర్భంగా సవరించిన ప్రతిపాదనపై ప్రజల అభిప్రాయాలను మళ్లీ సేకరించాలని సూచించింది. సవరించిన ప్రాజెక్టు వివరాలను ఒక జాతీయ పత్రికలో, ఒక ప్రాంతీయ భాషా పత్రికలో ప్రకటన రూపంలో ప్రచురించి ప్రజల నుంచి లిఖితపూర్వక అభిప్రాయాలను కోరాలని, ఇందుకు కనీసం 30 రోజులు గడువు ఇవ్వాలని పేర్కొంది. ప్రజల నుంచి వచ్చే అభ్యంతరాలు, సూచనలను పరిగణనలోకి తీసుకున్న తర్వాతే తదుపరి పర్యావరణ అనుమతుల ప్రక్రియ కొనసాగించాల్సి ఉంటుందని తెలిపింది. ప్రాజెక్టు ప్రాంగణంలో గ్రీన్‌బెల్ట్ విస్తీర్ణంపై కూడా కమిటీ కీలక సూచన చేసింది. కంపెనీ ప్రతిపాదించిన 25 శాతం గ్రీన్‌బెల్ట్‌కు బదులుగా కనీసం 30 శాతం భూభాగాన్ని పచ్చదనంగా అభివృద్ధి చేయాలని, ఇందుకోసం సుమారు 1,582 ఎకరాల ప్రాంతాన్ని గ్రీన్‌బెల్ట్‌గా

అభివృద్ధి చేయాలని సూచించింది. ఈ భారీ ప్రాజెక్టుకు సంబంధించి భూ స్వాధీనం, పర్యావరణ కాలుష్యం, ప్రజల జీవనోపాధిపై ప్రభావం వంటి అంశాలపై ఇప్పటికే పలు సామాజిక సంస్థలు ఆందోళనలు వ్యక్తం చేస్తోన్న నేపథ్యంలో సవరించిన ప్రతిపాదనపై మళ్లీ ప్రజాభిప్రాయ సేకరణ జరపాలని నిపుణుల కమిటీ సూచించడం ప్రాధాన్యత సంతరించుకుంది. సవరించిన ప్రతిపాదనపై ప్రజల నుంచి వచ్చే అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకున్న తర్వాతే కేంద్ర పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పు మంత్రిత్వ శాఖ తుది నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని అధికారులు పేర్కొంటున్నారు.

# లోక్ అదాలత్‌లో 10,395 కేసులు పరిష్కారం

విజయనగరం: పెన్ పవర్, మార్చి, 14: జిల్లాలో శనివారం నిర్వహించిన లోక్ అదాలత్ విజయవంతమైందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం.బబిత తెలిపారు. ఉమ్మడి జిల్లాలోని విజయనగరం పార్వతీపురం, బొబ్బిలి, సాలూరు, శృంగవరపుకోట, చీపురుపల్లి, గజపతినగరం, కొత్తవలస, కురుపాం కోర్టుల్లో మొత్తంగా 10395 కేసులను పరిష్కరించినట్లు తెలిపారు. జిల్లాకోర్టులో నిర్వహించిన అదాలత్‌లో జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ రాజయే రాజమార్గమని, కేసులను సామరస్య పూర్వకంగా, స్నేహ పూరిత వాతావరణంలో ఎటువంటి వివాదాలు లేకుండా పరిష్కరించే ఏకైక మార్గం లోక్ అదాలత్ అని అన్నారు. లోక్ అదాలత్ వలన కక్షిదారులకు సమయం, డబ్బు వృథా కాకుండా వారి జీవితాలలో మనః శాంతి ఉంటుందని తెలిపారు. పరిష్కారమైన కేసుల్లో సివిల్ కేసులు 348, క్రిమినల్ కేసులు 10047, ప్రీ లిటిగేషన్ కేసులు 21 ఉన్నాయని తెలిపారు. విజయనగరం జిల్లా కోర్టులో 4283 కేసులు, పార్వతీపురంలో 927, బొబ్బిలి 1440, సాలూరు 1638, ఎస్.కోట 264, గజపతినగరం 1117, చీపురుపల్లి 531, కొత్తవలస 114, కురుపాంలో 81 కేసులు పరిష్కారమైనట్లు



తెలిపారు. ఇన్సూరెన్స్ కంపెనీకి చెందిన రూ.68 లక్షల రూపాయలు మోటార్ ప్రమాద బీమా కేసులో పిటిషనర్ కు జిల్లా ప్రధాన న్యాయమూర్తి చేతుల మీదుగా అందజేశారు. ఈ అదాలత్‌ల్లో విజయనగరం.న్యాయమూర్తులు ఎం.మీనాదేవి, బి.అప్పలస్వామి, ఎన్.పద్మావతి, కె.నాగమణి, ఎ.కృష్ణప్రసాద్, బార్ అసోసియేషన్ సిబ్బంది పాల్గొన్నారు కురుపాం : పార్వతీపురం కోర్టులో శనివారం నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌లో కురుపాం పోలీస్ స్టేషన్‌కు సంబంధించిన పలు కేసులు పరిష్కరించబడ్డాయి. ఈ కార్యక్రమం మెజిస్ట్రేట్ జె. సౌమ్య జోస్ఫిన్ ఆధ్వర్యంలో జరిగింది. లోక్ అదాలత్‌లో ఒక ఎస్‌టిసి కేసుతో పాటు 7 క్రిమినల్ కేసులు పరిష్కరించబడ్డాయి. వీటికి సంబంధించి మొత్తం రూ.28,200 జరిమానా వసూలైనట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో న్యాయవాదులు సూరల కృష్ణ, గండి శరత్ చైతన్య లోక్ అదాలత్ సభ్యులుగా వ్యవహరించగా, కక్షిదారులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.సీతానగరం : జాతీయ లోక్ అదాలత్‌లో భాగంగా ప్రొబిషన్ అండ్ ఎక్సైజ్ కేసులు పరిష్కరించబడ్డాయని ఎక్సైజ్ సిఐ డి.పద్మావతి ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం బొబ్బిలి, పార్వతీపురం కోర్టుల్లో సీతానగరం, బలిజిపేట, గరుగుబిల్లి మండలాల్లో వివిధ కేసుల్లో పట్టుబడిన అకామ్యులతో అపరాధ రుసుం కింద రూ.60,114 చెల్లించి కేసులు పరిష్కరించామన్నారు. కార్యక్రమంలో ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

# పెద్దగెడ్డ కాలువ మీదుగా పైప్‌లైన్

పార్వతీపురం: పెన్ పవర్, మార్చి, 14: సాలూరు నియోజకవర్గ పరిధిలోని పాచిపెంటలో నిర్మించిన పెద్ద గెడ్డ జలాశయం నుంచి కుడి ప్రధాన కాలువ ద్వారా ఆయకట్టు చివరి భూములకు సాగునీరు చేరడం లేదని భావించిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యామ్నాయ మార్గంలో ప్రతి ఎకరాకూ నీరందించేందుకు చర్యలు చేపట్టాయి. ఇందులో భాగంగా పెద్దగెడ్డ కుడి ప్రధాన కాలువ మీదుగా పైపులైన్ నిర్మించి సాగునీరు సరఫరా చేయాలని నిర్ణయించాయి. మోడర్నైజేషన్ ఆఫ్ కమాండ్ ఏరియా డెవలప్మెంట్ కింద కేంద్ర ప్రభుత్వం 60శాతం, రాష్ట్ర ప్రభుత్వం 40శాతం నిధులతో ఈ పైపులైన్ ప్రాజెక్టు చేపట్టాలని నిర్ణయించాయి. పాచిపెంట నుంచి రామభద్రపురం వరకు 18కిలో మీటర్ల పొడవైన కుడి ప్రధాన కాలువ మీదుగా పైపులైన్ నిర్మాణానికి రూ.73.55 కోట్లు మంజూరయ్యాయి. రాష్ట్రంలో మోడల్ పైలట్ ప్రాజెక్టుగా దీన్ని మన్యం జిల్లాలో ఉన్న పెద్దగెడ్డ కుడి ప్రధాన కాలువపై చేపట్టాలని నిర్ణయించాయి. పిఎంఎస్‌కెవై కింద కేంద్ర ప్రభుత్వం ఈ ప్రాజెక్టును మంజూరు చేసింది. కుడి ప్రధాన కాలువ



ద్వారా 7500 ఎకరాలకు సాగునీరు అందించాల్సి ఉంది. అయితే ఈ కాలువ ద్వారా ఆయకట్టు చివరి భూములకు సాగునీరు చేరడం లేదనే వాదనలు వినిపిస్తున్నాయి. పైపులైన్ ద్వారా అయితే ప్రతి ఎకరాకూ నీరందించేందుకు అవకాశం ఉంటుందని అధికారులు భావిస్తున్నారు. టెండర్ దశలో పైలట్ ప్రాజెక్టురాష్ట్రంలోనే మోడల్ పైలట్ ప్రాజెక్టుగా అమలు చేయడానికి సిద్ధం చేసిన పైపులైన్ నిర్మాణానికి సంబంధించి టెండర్ ప్రక్రియ మొదలైంది. మొదటి సారి పిలిచిన టెండర్ ప్రక్రియలో కాంట్రాక్టర్ ఎవరూ పాల్గొనలేదు. ఇప్పటికే రాష్ట్రంలో వివిధ సాగునీటి ప్రాజెక్టుల పరిధిలో జరిగిన అభివృద్ధి పనులకు సంబంధించి బిల్లులు మంజూరు కాని పరిస్థితి నెలకొంది. ఏళ్ల తరబడి బిల్లులు మంజూరు కాకపోవడంతో దీనికి అదే పరిస్థితి వస్తుందని భావించిన కాంట్రాక్టర్లు ముందుకు రావడం లేదు. రెండోసారి టెండర్లు పిలవడానికి అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. అయితే పైపులైన్ నిర్మాణానికి సంబంధించిన నిధులు ఇరిగేషన్ ఇఇ ఖాతాలో సిద్ధంగా ఉన్నాయని, పనులు పూర్తయిన వెంటనే బిల్లు మంజూరవుతుందని అధికారులు చెబుతున్నారు.కుడి ప్రధాన కాలువ నిరుపయోగమేనా? పెద్ద గెడ్డ కుడి ప్రధాన కాలువ మీదుగా పైపులైన్ నిర్మించి ప్రతి ఎకరాకూ నీరందించేందుకు చర్యలు చేపట్టారు. ఇది పూర్తయితే కాలువ నిరుపయోగంగా వుండాల్సిందేనన్న వాదనలు వినిపిస్తున్నాయి.